


Dr.PRK

# పవర్

పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప

రామకృష్ణ హాస్పిటల్స్
పక్షవాతం, డిస్క్ సమస్యలు,
నడుమునొప్పి
మెడ నొప్పులకు
పూర్తి చికిత్స కలదు.
నిరుపేదలకు ఉచిత వైద్యం
రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్
విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ
సెల్: 9849485100



సంపుటి : 01 సంచిక : 357 | సోమవారం 5 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 4



# తెలంగాణకు బీసీ సీఎం ఖాయం

- అన్ని వర్గాల సహకారంతో బీసీలకు దక్కాల్సిన వాటా తీసుకుంటాం
- బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే పట్టించుకోలేదు
- మోదీ నమ్మకద్రోహి..కేసీఆర్ బీసీ వ్యతిరేకి
- ఓబీసీ సింహగర్జనలో మహేశ్ గౌడ్

రంగారెడ్డి, అక్టోబరు 4

తెలంగాణకు బీసీ నేత ముఖ్యమంత్రి కావడం ఖాయమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి అవుతారన్న ధైర్యాన్ని ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రలో కల్పించారన్నారు. అగ్రవర్ణాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల మద్దతుతో బీసీలకు దక్కాల్సిన వాటాను తీసుకుంటామని, అవసరమైతే తమ హక్కుగా పోరాడి లాక్కుంటామని స్పష్టం చేశారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో టీపీసీసీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో సింహగర్జన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీలకు రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మద్దతు ఉంటుందని, వారి సహకారంతో రాష్ట్రంలో బీసీ నేత సీఎం అవుతారని తెలిపారు.
పీవీ నర్సింహారావు, మర్రి చెన్నారెడ్డి మాదిరిగా రేవంత్ బీసీలకు మద్దతు పలికారని, అసెంబ్లీలో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్లపై చర్చించి తీర్మానాన్ని కేంద్రానికి పంపారని గుర్తు చేశారు. తెలంగాణ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని కేంద్రంతో ఆమోదింపజేసేందుకు రాష్ట్రం

మిగతా 2లో

## గవర్నర్ కోటాలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి

### అడ్వకేట్ల ఫోరం సీనియర్ అడ్వకేట్ హేమసుందర్ రెడ్డి



(హైదరాబాద్ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026)

మాదిగ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రముఖ వైద్యులు, ప్రజాసేవకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలకు అడ్వకేట్ల ఫోరం సీనియర్ అడ్వకేట్ హేమసుందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఎన్ఎస్‌యూఐ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన డాక్టర్ రామకృష్ణ, ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ప్రజా సమస్యలు, దళిత–బహుజన సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీతో పాటు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి కోసం సుమారు 30 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఆయనకు మద్దతుగా సిఫారసు లేఖలు అందించారని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఎన్నో కేసులు, రాజకీయ ఇబ్బందులు ఎదురైనా పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగానని, గత ఎమ్మెల్యే మరియు ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కీలకంగా కృషి చేశారని తెలిపారు. రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలు, బలహీన వర్గాలకు వైద్య, సామాజిక సేవలు అందిస్తూ "పేదోళ్ల డాక్టర్"గా గుర్తింపు పొందారని, ప్రజాసేవ కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి ఉద్యోగానికి సైతం రాజీనామా చేశారని తెలిపారు.మాదిగ సామాజిక వర్గానికి రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ సేవలు, పార్టీ పట్ల ఆయన నిబద్ధతను పరిగణనలోకి తీసుకొని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని హేమసుందర్ రెడ్డి కోరారు.

## కేబీఆర్ పార్క్ చుట్టూ
# హెచ్-సిటి ప్లాన్‌లో భారీ మార్పు..

- ఫ్లైఓవర్ల స్థానంలో ఒకే కారిడార్!
- బహుళ ఫ్లైఓవర్ల స్థానంలో ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం
- పంజాగుట్ట ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు కారిడార్
- కొత్త ప్రతిపాదనకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ
- ఐటీ కారిడార్ వైపు సిగ్నల్ ఫ్రీ ప్రయాణం కల్పించడమే లక్ష్యం




2

## తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్

- నిర్వహణకు సన్నాహాలు చేస్తున్న రాష్ట్ర సర్కారు
- 6 నగరాలు, 27 క్రీడాంశాలు, 7,500 మందికి పైగా క్రీడాకారులు

2

## గవర్నర్ కోటాలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి



### పెంబర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ డిమాండ్

(హన్మకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026)

హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామంలో పెంబర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొయ్యడ దేవరాజ్ మాట్లాడుతూ దళితులు, మాదిగలు, పేదలు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.సామాజిక సేవా రంగంలో తనదైన కృషి చేస్తూ, దళితుల హక్కులు మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే మాదిగ మరియు దళిత సామాజిక వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లభిస్తుందని పేర్కొన్నారు. మాదిగ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలని, సామాజిక సేవకు గుర్తింపుగా ఈ అవకాశాన్ని కల్పించాలని తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని పెంబర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ తరఫున కొయ్యడ దేవరాజ్ డిమాండ్ చేశారు

# తెలంగాణకు బీసీ సీఎం ఖాయం

మొదటిపేజీ తరువాయి

నుంచి గెలిచి న బీజేపీ దద్దమ్మలు కృషి చేయలేదని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో యావత్ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని, ప్రధాని మోదీ చేపట్టిన కులగణన తూతూ మంత్రంగా చేపడుతున్నారని విమర్శించారు. ఓబీసీ అని చెప్పుకొనే మోదీ నమ్మకద్రోహి అని, బీసీలను మోసం చేస్తున్నారని దుయ్యబ ట్టారు. రానున్న రోజుల్లో ఓబీసీలు ఏకమై బీజేపీని గద్దెదింపుతారన్నారు. కేసీఆర్ బీసీల వ్యతిరేకి అని, తెలంగాణను దోచుకున్నారని మండిపడ్డారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. 2039 వరకు కాంగ్రెస్సే అధికారంలో ఉంటుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**దేశవ్యాప్తంగా కులగణన జరగాలి: పొన్నం**

కులగణన కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన అంశం కాదని, దేశంలోని బడుగు, బలహీన, వెనుక బడిన వర్గాల హక్కులకు సంబంధించినదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన జరగాలన్నది తమ ప్రధాన డిమాండ్ అని, గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కులగణన కోసం ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమం, స్వాతంత్ర్య పోరాటం, నిజాం వ్యతిరేక పోరాటాల్లో ప్రజల ఐక్యతే విజయానికి కారణమైందని, అదే స్ఫూర్తితో ఇప్పుడు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. కులగణన ఆధారంగా సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం నిర్ణయించే అవకాశముంటుందని, కేంద్రం రాజ్యాంగ బద్ధమైన అధికారాలను వినియోగించి దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. కులగణన కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో జరుగుతున్న పోరాటానికి తెలంగాణ నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఓబీసీ జాతీయ నేత లేఖరాం సాహు, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, మాజీ ఎంపీ మధుయాష్కీ పలువురు బీసీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్

**– నిర్వహణకు సన్నాహాలు చేస్తున్న రాష్ట్ర సర్కారు**
**– 6 నగరాలు, 27 క్రీడాంశాలు, 7,500 మందికి పైగా క్రీడాకారులు**
**– ప్రత్యేక ఆకర్షణగా హుస్సేన్‌సాగర్ వాటర్ స్పోర్ట్స్ పోటీలు**
**– ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశం**
**– గచ్చిబౌలిలో ప్రారంభోత్సవం.. ఎల్‌బీ స్టేడియంలో ముగింపు వేడుకలు**

హైదరాబాద్, అక్టోబరు 4

రాష్ట్రంలో డిసెంబర్ 11 నుంచి 22 వరకు ఎనిమిదో విడత ఖేలో ఇండియా యూత్ గేమ్స్–2026ను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది. తెలంగాణను ప్రపంచస్థాయి క్రీడా కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ క్రీడా వేడుకలకు ఆతిథ్యం దక్కింది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌కు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 11న గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభం కానున్న ఈ క్రీడా సంబరం, డిసెంబర్ 22న ఎల్‌బీ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్‌లో ముగియనుంది. హైదరాబాద్‌తో పాటు వరంగల్, హనుమకొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ పోటీలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా 7,500 మందికి పైగా యువ క్రీడాకారులు, 1,500 మంది సహాయక సిబ్బంది, 1,000 మందికి పైగా సాంకేతిక నిపుణులు ఈ టోర్నీలో పాల్గొననున్నారు. రాష్ట్ర క్రీడా వ్యవస్థను ఒలింపిక్ పతకాలు సాధించే స్థాయికి తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం గతేడాది తెచ్చిన 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ–2025' స్ఫూర్తితో ఈ వేదికలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 27 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. హనుమకొండలో అథ్లెటిక్స్, కరీంనగర్‌లో జూడో, ఖమ్మంలో ఆర్చరీ, మహబూబ్‌నగర్‌లో కబడ్డీ, నిజామాబాద్‌లో టేబుల్ టెన్నిస్ పోటీలు జరగనుండగా, మిగిలిన క్రీడాంశాలు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, ఎల్‌బీ స్టేడియం, సరూర్‌నగర్, జేఎన్‌టీయూహెచ్, సికింద్రాబాద్, యూసు?ఫగూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియాల్లో నిర్వహించనున్నారు. తెలంగాణ ఆతిథ్య క్రీడగా రోయింగ్, ప్రదర్శన క్రీడగా సెయిలింగ్ నిలవనున్నాయి. ముఖ్యంగా హుస్సేన్‌సాగర్ వాటర్ స్పోర్ట్స్ కేంద్రంలో నిర్వహించనున్న రోయింగ్, కయాకింగ్, కానోయింగ్ పోటీలు ఈ టోర్నమెంట్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, సైక్లింగ్, జిమ్నాస్టిక్స్, ఫెన్సింగ్, ఫుట్‌బాల్, హాకీ, జూడో, ఖో–ఖో, కబడ్డీ, షూటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్‌తోపాటు గట్కా, మల్లఖంబ్, కలరిపయట్టు, థాంగ్–టా, యోగాసన వంటి క్రీడలు ఇందులో చోటు దక్కించుకున్నాయి.

**పటిష్ఠ ఏర్పాట్లు.. ఐదు రాష్ట్రస్థాయి కమిటీలు**

క్రీడల విజయవంతం కోసం ప్రభుత్వం ఐదు రాష్ట్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేసింది. ఆర్గనైజింగ్ కమిటీకి సీఎం రేవంత్‌రెడ్డి చైర్మన్‌గా, కేంద్ర క్రీడాశాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ కో–చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. క్రీడాకారులు, అతిథుల వసతి, భోజనం, రవాణా ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం ప్రత్యేక ఉన్నత స్థాయి కమిటీ పనిచేయనుంది. హైదరాబాద్‌తో పాటు ఇతర వేదికల్లోని క్రీడాకారుల గదులు, ప్రేక్షకుల సౌకర్యాలు, మరుగుదొడ్లు, స్విమ్మింగ్ పూల్స్, సైక్లింగ్ ట్రాక్‌లు, షూటింగ్ రేంజ్‌లను ఆధునీకరిస్తూ మెరుగైన వసతులు కల్పించనున్నారు.

# కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్–సిటీ ప్లాన్‌లో భారీ మార్పు..

హైదరాబాద్, పవర్ న్యూస్

హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ నేషనల్ పార్క్ చుట్టూ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలనుకున్న హెచ్–సిటీ (హైదరాబాద్ క్రియేటివ్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్) ఇన్‌ఫ్రా ప్రాజెక్టులో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) కీలక మార్పులు చేసింది. గతంలో ప్రతిపాదించిన పలు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల స్థానంలో ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని నిర్ణయించింది. పంజాగుట్ట–బంజారాహిల్స్ నుంచి జూబ్లీహిల్స్ వైపు రవాణా సౌకర్యాన్ని మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ కొత్త ప్రతిపాదనను ముందుకు తెచ్చింది.ఈ సవరించిన ప్రతిపాదనకు జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎలివేటెడ్ కారిడార్ కోసం కొత్త డిజైన్లు, వ్యయ అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను కమిటీ ఆదేశించింది.

**కొత్త ప్రణాళిక ఇదే..**

తాజా ప్రతిపాదన ప్రకారం, పంజాగుట్ట సమీపంలోని ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ ప్రాంతం వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవున ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. దీని ద్వారా జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ–మాదాపూర్ ఐటీ కారిడార్ వైపు వాహనదారులు ఎలాంటి సిగ్నల్స్ లేకుండా వేగంగా ప్రయాణించేందుకు వీలు కలుగుతుంది.

**ప్రణాళిక మార్పునకు కారణాలు**

కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్–సిటీ ప్రాజెక్టులో ఇది ఒక ప్రధానమైన మార్పు. గతంలో పార్క్ చుట్టూ ఉన్న కీలక జంక్షన్ల వద్ద జీహెచ్‌ఎంసీ పలు స్టీల్ ఫ్లైఓవర్లు, డైరెక్షనల్ అండర్‌పాస్‌లను నిర్మించాలని ప్లాన్ చేసింది. ప్యాకేజీ I, II కింద అంచనా వ్యయం మొదట రూ. 826 కోట్లు కాగా, తర్వాత అది రూ. 1,090 కోట్లకు పెరిగింది. అయితే, ఈ ఏడాది ఆగస్టులో కేబీఆర్ పార్క్ చుట్టూ క్లాక్‌వైజ్ వన్‌వే ట్రాఫిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. నిర్మాణ పనుల కోసం తాత్కాలికంగా మొదలుపెట్టిన ఈ విధానం వల్ల ట్రాఫిక్ కదలికలు మెరుగుపడినట్లు అధికారులు గుర్తించారు. దీంతో, తొలుత ప్రతిపాదించిన అన్ని గ్రేడ్ సెపరేటర్లు అవసరమా అనే దానిపై పునరాలోచనలో పడ్డారు.దీనికి తోడు, పాత ప్రాజెక్టుకు పర్యావరణ, న్యాయపరమైన చిక్కులు కూడా ఎదురయ్యాయి. కేబీఆర్ పార్క్ ఎకో–సెన్సిటివ్ జోన్ పరిధిలో చెట్ల నరికివేత, తరలింపుపై స్టే రావడంతో పనులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలోనే జీహెచ్‌ఎంసీ తన ప్రణాళికను సవరించింది.ప్రస్తుతానికి స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపినప్పటికీ, ఇది తుది నిర్మాణ ప్రణాళిక కాదు. దీనికి సంబంధించిన పూర్తిస్థాయి ఇంజనీరింగ్ డిజైన్లు, సవరించిన వ్యయ అంచనాలు ఇంకా సిద్ధం కావాల్సి ఉంది. అనంతరం ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపి, ఈపీసీ కమిటీ, జీహెచ్‌ఎంసీ జనరల్ బాడీ ముందు ఉంచుతారు. ఈ మార్పులతో హైదరాబాద్‌లోని అతిపెద్ద రోడ్డు ఇన్‌ఫ్రా ప్రాజెక్టులలో ఒకటైన హెచ్–సిటీ స్వరూపం గణనీయంగా మారనుంది.

# కష్టమైన దశ దాటేశారు.. ఎస్ఎల్‌బీసీ పనుల్లో ఇక దూకుడే!

**– ఎస్ఎల్‌బీసీ పనుల్లో కీలక ముందడుగు**
**– క్లిష్టమైన షియర్ జోన్‌ను అధిగమించిన కార్మికులు**
**– సొరంగం పనులు 79 శాతం పూర్తి**
**– ఐదు నెలల్లో 700 మీటర్ల తవ్వకాలు**
**– 2028 జూన్ నాటికి నీటి విడుదల లక్ష్యం**

హైదరాబాద్, పవర్ న్యూస్



ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల్లో కీలక ముందడుగు పడింది. తవ్వకాలకు తీవ్ర ఆటంకంగా మారిన క్లిష్టమైన భౌగోళిక ప్రాంతాన్ని అధిగమించారు. దీంతో పనుల వేగం పెంచేందుకు మార్గం సుగమమైంది. అదనపు యంత్రాలను అందుబాటులోకి తెచ్చి పనులను మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2028 జూన్ నాటికి సొరంగం ద్వారా నీటిని అందించడమే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మూడు జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో మంత్రి ఆదివారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ సహా కీలక సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సొరంగం పూర్తయితే కరవు పీడిత ప్రాంతాలకు 30 టీఎంసీలకు పైగా నీరు అందనుంది.సొరంగం మొత్తం పొడవు 43.968 కిలోమీటర్లు కాగా, ఇప్పటివరకు 79 శాతం పనులు పూర్తయ్యాయి. ఇంకా 9.1 కిలోమీటర్ల మేర తవ్వకాలు చేపట్టాల్సి ఉంది. గత ఐదు, ఆరు నెలల్లో ఇన్‌లెట్, ఔట్‌లెట్ మార్గాల్లో కలిపి సుమారు 700 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. అత్యంత క్లిష్టమైన షియర్ జోన్‌ను దాటడం ఈ పురోగతిలో కీలకమని మంత్రి పేర్కొన్నారు.సొరంగం తవ్వకాల సమయంలో గతేడాది ఫిబ్రవరిలో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుతం భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. బలహీనమైన భూభాగం, రాళ్లు విరిగిపడే ప్రమాదాలున్న చోట ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేశారు. 140 మిల్లీమీటర్ల మందం కలిగిన పైపులతో రక్షణ కవచం ఏర్పాటు చేసి తవ్వకాలు కొనసాగిస్తున్నారు.ప్రస్తుతం రోజుకు సగటున ఏడు నుంచి ఏడున్నర మీటర్ల మేర తవ్వకాలు జరుగుతున్నాయి. ఔట్‌లెట్ వద్ద మూడు చేతుల డ్రిల్లింగ్ యంత్రం పనిచేస్తుండగా, అక్టోబరులో ఇన్‌లెట్ వద్ద మరో యంత్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. జర్మనీ నుంచి తెప్పిస్తున్న ప్రత్యేక రైలు ఈ నెలాఖరుకు చేరుకోనుంది. దీంతో సొరంగం లోపల తవ్విన మట్టిని, రాళ్లను వేగంగా బయటకు తరలించే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం ఒక విడత తవ్వకాల పనులు పూర్తి కావడానికి 20 నుంచి 24 గంటలు పడుతోంది. కొత్త యంత్రాలు, మెరుగైన రవాణా సదుపాయాలతో ఈ సమయాన్ని పది గంటలకు తగ్గించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అక్టోబరు చివరి నుంచి పనుల్లో మరింత వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా, నిర్ణీత గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ కుమార్తెకు ఎమ్మెల్సీ పదవి?

**గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా పవిత్రవాణి పేరు పరిశీలన**
**సిరిసిల్ల సభలో పద్మశాలి వర్గానికి ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ అడుగులు**
**తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు ప్రాధాన్యం ఇస్తున్న రేవంత్ సర్కార్**
**నవంబర్‌లో ఖాళీ కానున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి ఖరారు చేసే యోచన**

హైదరాబాద్, పవర్ న్యూస్



తెలంగాణలో త్వరలో ఖాళీ కానున్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. తెలంగాణ ఉద్యమ పితామహుల్లో ఒకరైన కొండా లక్ష్మణ్ బాపూజీ కుమార్తె పవిత్రవాణి పేరును ఓ స్థానానికి పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఆమె, ప్రస్తుతం వైద్యవృత్తిలో ఉన్నారు. సిరిసిల్ల సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఒక ఎమ్మెల్సీ సీటును పద్మశాలి వర్గానికి కేటాయిస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు అఖిలపక్షాలు ఐక్యంగా ఉద్యమించాలి

### డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్

(వరంగల్ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026)



వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఏ-1 ఫంక్షన్ హాల్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసి, ఎన్నికల సంఘం పారదర్శకతను, విశ్వసనీయతను కాపాడాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ఓటు హక్కు పరిరక్షణ కోసం అఖిలపక్షాలు ఐక్యంగా ఉద్యమించాలని అయూబ్ గారు పిలుపునిచ్చారు.

అక్టోబర్ 7న ఉదయం 10 గంటలకు వరంగల్ పోచమ్మ మైదాన్ చౌరస్తా నుండి కాశి?గ్గ అంబేద్కర్ చౌరస్తా వరకు ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహించనునట్లు తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

---

# హంటర్ రోడ్డులో ఓం చాముండేశ్వరి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్

(వరంగల్ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026)



వరంగల్‌లో దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకొని హంటర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓం చాముండేశ్వరి ఎగ్జిబిషన్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు కుడా చైర్మన్ గుండు సుధారాణి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వాహకులు ప్రత్యేకమైన కాన్సెప్ట్‌తో ప్రజలను ఆకర్షించేలా, వారికి ఉపయోగపడేలా ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లి చూడలేని ప్రముఖ దేవాలయాలు, ప్రత్యేక నిర్మాణాలు, వివిధ ప్రదర్శనలు, వినూత్న కార్యక్రమాలను వరంగల్‌లోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. ఈసారి కూడా ఎగ్జిబిషన్‌ను ఎంతో చక్కగా, ఆకర్షణీయంగా రూపొందించారని ప్రశంసించారు. ప్రజలకు ఆహ్లాదంతో పాటు ప్రత్యేక అనుభూతిని అందించేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తూ, ఎగ్జిబిషన్ విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వేడుకలో మాజీ కార్పొరేటర్లు మామిండ్ల రాజు, వేల్పుల మోహన్ రావు, డివిజన్ అధ్యక్షులు సత్తు రమేష్, మాజీ అధ్యక్షులు సురేందర్, నాయకులు సురేష్, వరుణ్, వేణు మరియు నిర్వాహకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

---

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

(వరంగల్ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026)



వరంగల్ ఉర్సు గుట్ట సమీపంలోని నాని గార్డెన్‌లో ట్రస్మా మరియు వడుప్స ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం అభినందనీయమని అన్నారు. అవార్డు అందుకున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, మంచి భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. సమాజంలో వివిధ విభాగాల ఉన్నతాధికారుల కన్నా గ్రామంలో ఉన్న ఉపాధ్యాయునికి ప్రత్యేక గుర్తింపు, గౌరవం ఉంటుందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలంలో కమిటీ హాల్ ఏర్పాటుకు తగిన సహకారం అందిస్తానని హామీ ఇస్తూ, తల్లిదండ్రుల తర్వాత అత్యధికంగా గౌరవించేది ఉపాధ్యాయులనే అని కొనియాడారు.

---

# రెండ్ల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

(హనుమకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026)



వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 57వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రెండ్ల శ్రీనివాస్ తండ్రి రెండ్ల వెంకటయ్య దశదిన కర్మ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---



# ఎన్టీఆర్ నగర్ రోడ్డులో పాత ఇనుప సామాన్ల గోడౌన్‌లో అగ్నిప్రమాదం..

### పర్యవేక్షించిన నాయకులు, పోలీసులు

(ఎనుమాముల - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026)

ఎనుమాముల మార్కెట్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ రోడ్డులో ఉన్న పాత ఇనుప సామాన్ల (స్క్రాప్) గోడౌన్‌లో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభవించింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశానుసారం, పద్నాలుగో డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్ మరియు ఎనుమాముల సీఐ జీ సురేష్ ఘటన స్థలానికి చేరుకున్నారు. ఉదయం ఎనిమిది గంటల నుండి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చే వరకు వారు అగ్నిమాపక సిబ్బంది వెంటే ఉండి తగిన సలహాలు ఇస్తూ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసు యంత్రాంగం మరియు స్థానిక నాయకుల సమన్వయంతో మంటలు పూర్తిగా అదుపులోకి రావడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# వరంగల్‌లో నూతన వస్త్ర షోరూమ్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



(హనుమకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026):

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని నయీమ్ నగర్‌లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన ూ+వీ కాకతీయ ఫ్యాబ్రిక్, యునైటెడ్ హక్ వస్త్ర షోరూమ్‌లను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పండుగ వేళ నూతనంగా ప్రారంభించిన ఈ వ్యాపార సంస్థలు దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందిస్తూ వినియోగదారుల ఆదరణ పొందాలని షోరూమ్ నిర్వాహకులకు సూచించారు. నూతన వ్యాపారాల ద్వారా స్థానికంగా ఆర్థిక కార్యకలాపాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి షోరూమ్‌ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు.

# వడ్డేపల్లి బండ్, పబ్లిక్ గార్డెన్ మరియు ఏకాశిల పార్కులను సందర్శించిన విష్ణు రెడ్డి.. ట్రై-సిటీ హాఫ్ మారథాన్ పోస్టర్ ఆవిష్కరణ



(హనుమకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026)

హనుమకొండ నగరంలోని వడ్డేపల్లి బండ్, పబ్లిక్ గార్డెన్ మరియు ఏకాశిల పార్కులను విష్ణు రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ వాకింగ్ చేసే వారితో ఆయన ముచ్చటించారు. శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన వాకర్లను ప్రోత్సహించారు. అక్టోబర్ 17వ తేదీన జరగనున్న రెండవ ఎడిషన్ ట్రై-సిటీ హాఫ్ మారథాన్‌లో భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనం మరియు మరింత బలమైన, ఆరోగ్యకరమైన వరంగల్ నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి అందరూ కలిసి రావాలని ఆయన ఆకాంక్షించారు.

# ఈసీ చీఫ్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

(వరంగల్ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026)



ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ పోచమ్మ మైదాన్‌లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర ఎన్నికల సంఘం, ఎన్నికల నిర్వహణ తీరుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన వరంగల్ పోచమ్మ మైదాన్ నుండి హన్మకొండ అంబేద్కర్ వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో తలపెట్టిన ర్యాలీలో పెద్దసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది వంటివని, ప్రజలు తమ ఓటు ద్వారా ఎన్నుకునే ప్రభుత్వాలే ప్రజాస్వామ్యానికి అసలైన ప్రతినిధులని అన్నారు. పవిత్రమైన ఓటు హక్కు విషయంలో ఎలాంటి అనుమానాలు, అపోహలు తలెత్తినా ఎన్నికల సంఘం వాటిని అత్యంత బాధ్యతగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఓటర్ల జాబితాలు, ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాల్లో పూర్తి పారదర్శకత ఉండాలని, రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ఏ ప్రయత్నాన్నీ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, నిరసనలు చేపడతామని తెలిపారు. ప్రజల ఓటు హక్కు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాస్, రాష్ట్ర మేరా కార్పొరేషన్ చైర్మన్ వెంకట రాజ్యం, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సిలువేరు శ్రీనివాస్, బీఎస్పీ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ వనం మహేందర్, సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ బాష్మియా, ఎంసీపీఐ జిల్లా సెక్రటరీ మాలోత్ సాగర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ లీడర్ హకీమ్ నవీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షుడిగా కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి

### నూతన నాయకుడికి పైడాకుల అశోక్ ఆత్మీయ సత్కారం

(ములుగు - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026)

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం దుంపెల్లిగూడెం గ్రామానికి చెందిన కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ములుగు జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ భగాయత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రెడ్డి జాగృతి ముఖ్య నాయకుల సమావేశంలో ఈ ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి నాయకులు బుట్టెం మాధవ్ రెడ్డి చేతుల మీదుగా శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు.నియామక పత్రం అందుకున్న వెంటనే కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్‌లోని తన స్వగృహంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డిని పైడాకుల అశోక్ ఆత్మీయంగా అభినందిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రెడ్డి జాగృతి బలోపేతానికి, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ములుగు జిల్లాలో రెడ్డి జాగృతి మరింత బలోపేతం కావాలని, అన్ని వర్గాలను లుపుకొని సామాజిక అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు.



నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రెడ్డి జాగృతి నాయకులకు, తనను ఆత్మీయంగా సత్కరించి అభినందించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో రెడ్డి జాగృతి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని రెడ్డి జాగృతి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడెబోయిన అనిల్ యాదవ్, బొబ్బ సత్తిరెడ్డి, బొబ్బ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ OT & AT వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక మరియు కీలక నిర్ణయాలు

(వరంగల్ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026)

కాకతీయ OT & AT అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సంఘ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

నూతన కమిటీ వివరాలు:

గౌరవ అధ్యక్షులు: శ్రీనివాస్

అధ్యక్షులు: వినయ్ కుమార్

జనరల్ సెక్రటరీ: రాజు

ట్రెజరర్: రమేష్ గౌడ్

స్టేట్ కౌన్సిల్ సభ్యులు: బిక్షపతి

అసిస్టెంట్ ట్రెజరర్స్: రవీందర్ & ఉదయ్

వైస్ ప్రెసిడెంట్స్: అశోక్ యాదవ్, రవి

జాయింట్ సెక్రటరీలు: దయాసాగర్, రాజేందర్

కార్యవర్గ సభ్యులు: రఘు, గిరిధర్, శ్యామ్ సుందర్, హరీష్, హరీష్ రెడ్డి, దాసు, రాజు, కిరణ్, బండ శ్రీనివాస్, బద్రు

సొసైటీ సమావేశ నిర్ణయాలు:

కాకతీయ OT & AT వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏకశిల పార్క్‌లో నిర్వహించిన కమిటీ సమావేశంలో సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ప్రతి సభ్యుడు ప్రతినెల నెలవారీ జమను 15వ తేదీలోపు చెల్లించవలసిందిగా కోరారు.

సెప్టెంబర్ 2026 నుండి నెలవారీ జమను రూ.200 నుండి రూ.300కు పెంచడం జరిగింది.

సభ్యత్వం కలిగి, నెలవారీ జమను క్రమం తప్పకుండా చెల్లిస్తున్న సభ్యుడు అకాల మరణం చెందితే వారి కుటుంబ సభ్యులకు రూ.50,000 ఆర్థిక సహాయం అందజేయబడును (మూడు నెలలు మినహాయింపు ఉంటుంది).

నెలవారీ జమలో బకాయిలు ఉన్న సభ్యుడు అకాల మరణం చెందితే వారి కుటుంబ సభ్యులకు రూ.10,000 ఆర్థిక సహాయం అందజేయబడుతుంది.

?సంఘంలోని సభ్యుల కుటుంబంలో జరిగే శుభకార్యాలకు సంఘం తరఫున రూ.5,116 ఆర్థిక సహాయం (ఒక సభ్యుడికి ఒక్కసారి మాత్రమే) అందజేయడం జరుగుతుంది.ప్రతి నెల చివరి ఆదివారం రోజున ఏకశిల పార్క్‌లో కమిటీ సమావేశం నిర్వహించబడుతుంది.?సభ్యులకు ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉన్నా లేదా సభ్యత్వం నుండి వైదొలగాలనుకున్నా అధ్యక్షులు, కార్యదర్శి మరియు కోశాధికారిని సంప్రదించాల్సిందిగా కోరారు.

సభ్యులందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసి సంక్షేమానికి కృషి చేద్దామని నిర్వాహకులు పిలుపునిచ్చారు.





# వరంగల్ ఎనుమాముల మార్కెట్ సమీపంలో ప్లాస్టిక్ స్క్రాప్ గోడౌన్‌లో భారీ అగ్నిప్రమాదం..

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

(ఎనుమాముల - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026)

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని బాలాజీనగర్‌లో ఆదివారం ప్లాస్టిక్ స్క్రాప్ గోడౌన్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మంటలు ఒక్కసారిగా పెద్ద ఎత్తున చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని, సహాయక చర్యలపై అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

## వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు



(వరంగల్ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026)

వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శానబోయిన రాజ్ కుమార్, స్టేట్ ఎంసీ మెంబర్ నాడెం శాంతి కుమార్, డిస్ట్రిక్ట్ ఎంసీ మెంబర్ మోతే తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

### 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శనిగారపు అనిత

(హనుమకొండ - పవర్ దినపత్రిక, అక్టోబర్ 04 2026)



వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేపడుతున్న అభివృద్ధి పనులను చూడలేకనే కొందరు ఆయనపై అసత్య ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శనిగారపు అనిత అన్నారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ఆయన దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు.ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తున్నారని, వాస్తవాలను పక్కనపెట్టి రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని అనిత అన్నారు. ప్రతిపక్షాలు నిర్మాణాత్మక విమర్శలు చేయాలని, అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని ఆమె స్పష్టం చేశారు.



## రూటు మార్చిన జెడల్!

**ఈసారి 'బ్లడీ రోమియో'గా నాని.. కొత్త లుక్‌లో నేచురల్ స్టార్**



నేచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. తాజాగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన 'ది ప్యారడైజ్'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఆయన.. తదుపరి ప్రాజెక్టుపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. 'ది ప్యారడైజ్'లో జెడల్ పాత్ర కోసం నాని పొడవాటి జుట్టు, గడ్డంతో కనిపించారు. ఇప్పుడు పూర్తిగా భిన్నమైన లుక్‌లో దర్శనమివ్వనున్నట్లు సమాచారం. సుజీత్ దర్శకత్వంలో నాని హీరోగా 'బ్లడీ రోమియో' తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని గతంలోనే ప్రకటించినప్పటికీ షూటింగ్ ఇంకా ప్రారంభం కాలేదు. 'ది ప్యారడైజ్' విడుదల సమయంలో అక్టోబర్‌లో చిత్రీకరణ మొదలయ్యే అవకాశముందని ప్రకటించారు. అయితే తాజాగా షూటింగ్‌ను నవంబర్‌కు వాయిదా వేసినట్లు తెలుస్తోంది. నాని లుక్ మార్పు కోసమే ఈ ఆలస్యం చేస్తున్నట్లు సమాచారం. 'ది ప్యారడైజ్'లోని జెడల్ లుక్‌కు పూర్తి భిన్నంగా 'బ్లడీ రోమియో'లో నాని కనిపించనున్నారని చిత్రవర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమా కోసం ఆయన కొత్త మేకోవర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది.



## గంగగా శర్వానంద్!

**భోగి'పైనే ఆశలన్నీ.. మాస్ అవతారంలో శర్వా**

వైవిధ్యమైన కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో శర్వానంద్ ఈసారి పూర్తిస్థాయి మాస్ అవతారంలో కనిపించనున్నారు. మాస్ యాక్షన్ చిత్రాల దర్శకుడు సంపత్ నంది దర్శకత్వంలో ఆయన నటిస్తున్న పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. తాజాగా మేకర్స్ విడుదల చేసిన టీజర్ అప్‌డేట్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి.

### గంగగా శర్వానంద్

తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని 1960ల నాటి ఓ కల్పిత గ్రామం నేపథ్యంలో 'భోగి' తెరకెక్కుతోంది. ఇందులో శర్వానంద్ ఐదుగురు సోదరీమణులున్న 'గంగ' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు.

### భారీ యాక్షన్ ఫీస్ట్

'శర్వాసంపత్‌బ్లడ్‌ఫెస్ట్'అనేహ్యాష్‌ట్యాగ్‌తో మేకర్స్ విడుదల చేసిన పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. భారీ యాక్షన్ సన్నివేశాలతో ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు పోస్టర్ ద్వారా స్పష్టమవుతోంది. శర్వానంద్ మాస్ అవతారం, సంపత్ నంది యాక్షన్ శైలి కలిస్తే 'భోగి' ఎలా ఉండబోతుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. భ



## భాగ్యశ్రీ బోర్సే గ్లామర్ ట్రీట్

**బోల్డ్ లుక్‌లో మెరిసిన యంగ్ హీరోయిన్**

యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మరోసారి తన స్టైలిష్ లుక్స్‌తో సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. తాజాగా ఆమె బోల్డ్ అండ్ గ్లామరస్ డ్రెస్‌లో దిగిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఈ ఫొటోల్లో భాగ్యశ్రీ బోర్సే మోడ్రన్ లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. తాజా ఫొటోషూట్‌లో భాగ్యశ్రీ బోర్సే తన ఫ్యాషన్ సెన్స్‌ను ప్రదర్శించారు. స్టైలిష్ డ్రెస్, ఆకట్టుకునే హెయిర్‌స్టైల్, మేకప్‌తో ఆమె లుక్ ప్రత్యేకంగా నిలిచింది. కెమెరా ముందు వివిధ పోజులతో ఫొటోలకు ఫోజులిచ్చారు. ఆమె గ్లామరస్ లుక్ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. భాగ్యశ్రీ బోర్సే షేర్ చేసిన ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. అభిమానులు, నెటిజన్లు ఆమె లుక్‌పై కామెంట్లు చేస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇప్పటికే పలు సినిమాలతో గుర్తింపు తెచ్చుకుంటున్న ఈ భామ.. తాజా ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. భాగ్యశ్రీ బోర్సే ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో వరుస అవకాశాలతో ముందుకు సాగుతున్నారు. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు తన ఫొటోలు, సినిమా అప్‌డేట్లను అభిమానులతో పంచుకుంటున్నారు. తాజాగా ఆమె షేర్ చేసిన ఈ స్టైలిష్ ఫొటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

## నవంబర్‌లో సాయిపల్లవి హవా

**రెండు వారాల్లో రెండు పాన్ ఇండియా సినిమాలు**



స్టార్ హీరోయిన్ సాయిపల్లవికి నవంబర్ నెల ప్రత్యేకంగా మారనుంది. ఆమె నటించిన రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు కేవలం రెండు వారాల వ్యవధిలో థియేటర్లలోకి రానున్నాయి. దీంతో ఒకే నెలలో రెండు విభిన్న పాత్రల్లో ఆమెను చూసే అవకాశం అభిమానులకు దక్కనుంది.

### 'రామాయణం'లో సీతగా

నవంబర్ 6న 'రామాయణ: పార్ట్ 1' విడుదల కానుంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడి గా, సాయిపల్లవి సీతాదేవిగా, యష్ రావణుడిగా నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.

### 'ఓం: చాప్టర్ 1'లోనూ కీలక పాత్ర

నవంబర్ 20న ధనుష్ హీరోగా నటించిన 'ఓం: చాప్టర్ 1 - ఉదిరం' ప్రేక్షకుల ముందుకు రానుంది. 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహి స్తున్న ఈ చిత్రంలో మమ్ముట్టి, శ్రీలీల తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాయిపల్లవి కూడా కథలో ప్రాధాన్యం ఉన్న పాత్రలో కనిపించనుంది.

### థియేటర్ల విషయంలో సవాల్

రెండు చిత్రాలు రెండు వారాల వ్యవధిలో విడుదల కావడంతో సాయిపల్లవికి ఇది నటిగా ప్రత్యేకమైన సందర్భంగా మారనుంది. అయితే 'రామాయణ' భారీ విజయం సాధించి ఎక్కువ థియేటర్లలో కొనసాగితే.. ఆ తర్వాత విడుదలయ్యే 'ఓం'కు థియేటర్ల సర్దుబాటు నిర్మాతలకు సవాల్‌గా మారే అవకాశం ఉంది. దీంతో నవంబర్‌లో సాయిపల్లవి నటించిన రెండు సినిమాల విడుదల ఆసక్తికరంగా మారింది.

- సినిమా డెస్క్, ఆంధ్రప్రభ

## ఫ్లాపులైనా.. ఆఫర్లు!

- కియారా అద్వానీకి కొనసాగుతున్న టాలీవుడ్ పిలుపులు



బాలీవుడ్ హీరోయిన్ కియారా అద్వానీకి వరుస పరాజయాలు ఎదురవుతున్నా సినిమా అవకాశాలు మాత్రం తగ్గడం లేదు. కెరీర్‌లో దశాబ్దానికి పైగా పూర్తి చేసుకున్న ఆమె.. ఇటీవల కాలంలో ఆశించిన స్థాయిలో విజయాలు అందుకోలేక పోయారు. పెళ్లి తర్వాత కూడా వరుసగా సినిమాలు చేస్తున్న కియారా.. ప్రస్తుతం బాలీవుడ్‌తో పాటు ఇతర భాషల చిత్రాలపైనా దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది.

### టాలీవుడ్‌లో మూడు సినిమాలు

కియారా అద్వానీ తెలుగులో 'భరత్ అనే నేను', 'వినయ విధేయ రామ', 'గేమ్ ఛేంజర్' చిత్రాల్లో నటించారు. 'భరత్ అనే నేను' మినహా మిగిలిన రెండు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. అయినప్పటికీ తెలుగు చిత్ర పరిశ్రమలో ఆమెకు ఆఫర్లు కొనసాగుతున్నట్లు సమాచారం.

### మరోసారి టాలీవుడ్ ఆఫర్?

'గేమ్ ఛేంజర్'తో పాటు ఇటీవల 'టాక్సిక్' కూడా ఆశించిన విజయాన్ని అందుకోకపోయినా.. ఓ బడా తెలుగు నిర్మాత కియారాతో సినిమా కోసం ముంబైలో సంప్రదింపులు జరిపినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఓ ప్రముఖ హీరో సరసన నటించేలా ఆమెను ఒప్పించేందుకు నిర్మాత ప్రయత్నించినట్లు సమాచారం. కియారా అంగీకరిస్తే దర్శకుడిని తీసుకొచ్చి కథ వినిపిస్తానని చెప్పినట్లు తెలుస్తోంది.

### ఆఫర్‌ను తిరస్కరించిందా?

ప్రస్తుతం తెలుగు సినిమాలు చేసే ఉద్దేశం లేదని కియారా ఆ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించినట్లు ముంబై వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. వరుస ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోయినా కియారాకు భారీ చిత్రాల నుంచి ఆఫర్లు వస్తుండటం ఆసక్తికరంగా మారింది.

## చీరకట్టులో శ్రీముఖి సందడి

**ట్రెడిషనల్ లుక్‌లో మెరిసిన యాంకర్**





ప్రముఖ యాంకర్ శ్రీముఖి సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు. తనకు సంబంధించిన విషయాలతో పాటు ఫొటోలు, వీడియోలను ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా చీరకట్టులో దిగిన కొన్ని ఫొటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. తాజా ఫొటోల్లో శ్రీముఖి సంప్రదాయ చీరకట్టులో ఎంతో అందంగా కనిపించారు. సింపుల్ అండ్ ఎలిగెంట్ లుక్‌లో కెమెరాకు వివిధ పోజులు ఇచ్చారు. చీరకు తగ్గట్టుగా ఆభరణాలు, మేకప్‌తో ఆమె లుక్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుకున్నారు. చిరునవ్వుతో ఉన్న ఫొటోలు అభిమానులను ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. శ్రీముఖి ఈ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అభిమానులు, నెటిజన్లు పెద్ద సంఖ్యలో స్పందిస్తున్నారు. ట్రెడిషనల్ లుక్‌లో చాలా అందంగా ఉన్నారంటూ కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు శ్రీముఖి చీరకట్టు ఫొటోలకు ప్రశంసలు కురిపిస్తున్నారు. దీంతో ఆమె తాజా ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.